ఆంధ్రప్రభ

సిద్దిపేట

మెదక్ । సంగారెడ్డి

మంగళవారం

22 ఆగస్టు 2023

పేజీలు: 12

https://epaper.prabhanews.com

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) తమ అభ్యర్థుల జాబితాను సోమవారం ప్రకటించింది. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ అభ్యర్థుల వివరాలను మీడియాకు వెల్లడించారు. కాగా, ఉమ్మడి జిల్లా నుండి 4, 5 స్థానాలకు అభ్యర్థులను వెల్లడించి, మిగతా వారిని తర్వాత ప్రకటిస్తారని అంతా ఊహించారు. కానీ ఉమ్మడి మెదక్ జిలాలోని 11 అసెంబ్లీ స్థానాలకు గాను 10 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన సీఎం కేసీఆర్.. ఎన్నికల సంగ్రామానికి తెరతీశారు. ఒక్క నర్సాపూర్ అభ్యర్థిని పెండింగ్‌లో పెట్టి ఉమ్మడి మెదక్ లో అన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో అంతటా సంబురాలు జరుగుతున్నాయి. ఇక దుబ్బాక నుంచి ఈసారి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి అవకాశం కల్పించారు. మిగతాస్థానాలన్నింటిని సిట్టింగ్ లకే ప్రకటిస్తూ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు.

- ప్రభ న్యూస్ బ్యూరో, ఉమ్మడి మెదక్

- మరోమారు అవకాశం ఇచ్చిన సీఎం కేసీఆర్
- అభ్యర్థులకు ప్రజల్లో మంచి పేరుండడమే కారణం
- ప్రజలు, పార్టీ కోసం పనిచేసే వారికి పెద్దపీట : సీఎం కేసీఆర్
- ఉమ్మడి జిల్లాపై మంత్రి హరీశ్ రావు మార్క్
- దుబ్బాక స్థానంలో కొత్త ప్రభాకర్ రెడ్డి
- పెండింగ్ లో నర్సాపూర్
- మంత్రి పెత్తనమేంటని మండిపడ్డ మైనంపల్లి

# అందరికీ మళ్లీ ఛాన్స్!

## సిట్టింగ్‌లకే సీట్లు

7లో






దుబ్బాక
కొత్త ప్రభాకర్ రెడ్డి

హుస్నాబాద్
సతీష్ కుమార్

మెదక్
పద్మా దేవేందర్ రెడ్డి

సంగారెడ్డి
చింతా ప్రభాకర్

ఆందోల్
చంటి క్రాంతి కిరణ్

పటాన్‌చెరు
మహిపాల్ రెడ్డి

జహీరాబాద్
మాణిక్ రావు

## ముదిరాజ్ నాయకులు, యువసేన సభ్యులు ఆందోళన చెందొద్దు

- పటాన్‌చెరు ఎమ్మెల్యే టికెట్‌పై బీఆర్ఎస్ అధిష్టానం పునరాలోచన చేసుకోవాలి
- అధిష్టానం తుది నిర్ణయం వరకు వేచిచూద్దాం
- స్పష్టత వచ్చాకే ఏం చేయాలనేది ఆలోచిద్దాం
- త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ సిద్ధం చేసుకుందాం
- రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్
- టికెట్ వ్యవహారంపై ఎన్ఎంఆర్ యువసేన నిరసనలు ధర్నాలు



సమావేశంలో మాట్లాడుతున్న నీలం మధు ముదిరాజ్

# సంయమనం పాటిద్దాం

ప్రభ న్యూస్ బ్యూరో, ఉమ్మడి మెదక్ : ఆది నుంచి టీఆర్ఎస్ పార్టీలో ఉంటూ పార్టీ ఎదుగుదలకు విశేషంగా కృషి చేస్తున్న నిజమైన నాయకులను కార్యకర్తలను విస్మరించడంపై రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు భవిష్యత్ కార్యాచరణ పై కార్యకర్తలతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 75 లక్షల మంది ముదిరాజులు ఉండగా ఒక్క సీటు కేటాయించకపోవడంపై నీలం మధు ముదిరాజ్ అధిష్టానం పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ టికెట్ల ప్రకటన ముదిరాజులకు వెన్నుపోడిచినట్లుగా తెలుస్తోంది. ఈ వ్యవహారం పై యువసేన నాయకులు

- మిగతా 7 లో...

# అభివృద్ధికి కేరాఫ్ సిద్దిపేట

- నాడు ఉద్యమం... నేడు అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్
- అన్నిరంగాల్లో జిల్లాను ముందుంచిన హరీశుడు
- జిల్లాకు గోదావరి జలాలు అందించిన ఘనుడు
- రైలు కూతను సిద్దిపేటకు వినిపించిన గొప్ప నేత
- ఏడో సారి ఎమ్మెల్యే బరిలో హరీష్ రావు

12



అభివృద్ధిని సీఎం కేసీఆర్‌కు చూపుతున్న హరీశ్ రావు

## నాయకుల్లో ఉత్కంఠ!

- నర్సాపూర్ బీఆర్ఎస్ టికెట్ పెండింగ్
- అధిష్టానం అభీష్టం మేరకే నడుచుకుంటాం
- నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

12